NEELAGIRI VARTHA TELUGU DAILY neelagirivartha@gmail.com

నీలగిరి వార్త

తెలుగు దిన పత్రిక

మన కోసం మన వార్త

తెలంగాణ ఉమ్మడి జిల్లాలు

సోమవారం 14-10-2024

అయిన ముక్కుల గ్రామంలో మంతనాలమ్మ దేవతకు బోనాలు

పెద్ద దోర్నాల నీలగిరి వార్త అక్టోబర్ 13.

ప్రకాశం జిల్లా,పెద్ద దోర్నాల మండలం,దేవి శరన్న నవరాత్రుల్లో భాగంగా విజయదశమి పండుగ శనివారము అయిన ముక్కుల గ్రామంలో మంతనాలమ్మ దేవతకు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని బోనాలు ఎత్తుకొని అమ్మవారికి చెల్లించారు. మహిళలు బోనాలు ఎత్తుకొని సాంప్రదాయంగా తాళ మేళాలతో, డబ్బులతో, బాణా సంచాలు కాల్చుకుంటూ అయిన ముక్కుల గ్రామంలో పురవీధులలో అంగరంగ వైభవంగా గ్రామోత్సవం నిర్వహించి, బోనాలు ఎత్తుకొని మంత్రాలమ్మ దేవతకు మొక్కులు తీర్చుకున్నారు, వర్షాలు కురవాల నీ, పిల్లా పాపలు చల్లంగా ఉండాలని, పైరు పంటలు బాగా పండాలని, అమ్మవారిని మహిళలువేడుకొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోనావత్. చిన్న ధర్మానాయక్ గోనావత్. లాలు నాయక్, ధర్మకర్త లక్ష్మిబాయ్, అయిన ముక్కుల గ్రా మ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

నేడే పెద్ద దోర్నాల్లో పల్లె పండుగ వారోత్సవాలు

పెద్ద దోర్నాల నీలగిరి వార్త

నేడే పెద్ద దోర్నాల్లో పల్లె పండుగ వారోత్సవాలు, రాష్ట్రంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము చేపట్టిన ఈనెల 14 తేదీ నుండి20 20వ తేదీ వరకు పల్లె పండుగ, పంచాయతీ వారోత్సవాల్లో భాగంగా సోమవారము దోర్నాల మండలంలోని, పెద్ద దోర్నాల, చిన్న దోర్నాల, కటకానపల్లె గ్రామ పంచాయతీలలో జరుగు పల్లె పండుగ కార్యక్రమానికి ముఖ్య తిథిగా ఎర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి, రాష్ట్ర అధికార ప్రతినిధి గూడూరి. ఎరిక్షన్ బాబు పాల్గొంటారని పెద్దదోర్నాల మండలం తెలు గుదేశం పార్టీ కన్వీనర్ ఏరువా మల్లికార్జున్ రెడ్డి ఆది వారం ఒక ప్రకటనలో తెలిపారు.కావున ఈ కార్యక్రమానికి కూటమి నాయకులు,కార్యకర్తలు ప్రజలు, పాల్గొని జయప్రదం చేయాలని ఏరువ. మల్లికార్జునెడ్డి కోరారు.

లక్ష్మీ నరసింహ స్వామి సెమీ పూజోత్సవం

పెద్ద దోర్నాల నీలగిరి వార్త అక్టోబర్ 13.

మండల కేంద్రమైన పెద్ద దోర్నాల్లోని లక్ష్మీ నరసింహస్వామి దేవాలయంలో, విజయదశమి పండుగ లక్ష్మీ నరసింహ స్వామికి సేమీ పూజ ఉత్సవము ఘనంగా జరిగింది. స్వామివారిని, జమ్మి చెట్టు వద్దకు తీసుకువెళ్లి జమ్మి చెట్టుకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. జమ్మి పత్రాలతో లక్ష్మీ నరసింహ స్వామికి ఆలయ పూజారి సుదర్శన చార్యులు ప్రత్యేకపూజలు నిర్వహిం చారు. దోర్నాల్లోని పురవీధులలో అంగరంగ వైభ వంగా తాళ మేళాలతో, డప్పులతో, బాణ సం చాలు కాల్చుకుంటూ గ్రామోత్సవం నిర్వహించారు.

వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి గ్రామోత్సవం

పెద్ద దోర్నాల నీలగిరి వార్త అక్టోబర్ 13.

మండల కేంద్రమైన పెద్ద దోర్నాలోని వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానం నందు అమ్మవారికి ఆలయ పూజారి బి. రాంప్రసాద్ శర్మ, వేదమంత్రాలతో, ఖడ్గ సోత్రములతో, కుంకుమార్చనలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరము విజయదశమి పండుగ సందర్భంగా మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని అమ వారికి లలిత సహస్రం, కుంకుమ అర్చనలతో, అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనం తరము దోర్నాల పట్నంలోని పురవీధులలో అంగరంగ వైభ వంగా తాళ మేళాలతో, డప్పులతో, చిచ్చుబడ్లు, బాణా సంచాలు కాల్చుకుంటూ, వివిధ వేషాలతో నృత్యం చేసుకుంటూ అమ్మవారి గ్రామోత్సవము జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు, భక్తులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

17న జరిగే వాల్మీకి జయంతి వేడుకలను జయప్రదం చేయాలి

ఎమ్మిగనూరు నీలగిరి వార్త (13 అక్టోబరు)

ఎమ్మిగనూరు పట్టణంలో ఈనెల 17వ తేదీన ఎమ్మిగనూరులో జరిగే వాల్మీకి జయంతి కార్యక్ర మాన్ని జయప్రదం చేయునిమిత్తం పట్టణంలోని పోస్ట్ఆఫీస్‌కు ఎదురుగా వాల్మీకి కమ్యూనిటీకి కేటాయించిన కళ్యాణ మండపం స్థలంలో వాల్మీకి కుల పెద్దలందరూ కలిసి విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వాల్మీకి నాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్యే బి.వి.జయనాగేశ్వర రెడ్డి వాల్మీకి జయంతి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేస్తున్నారని తెలియజేశారు.కావున నియోజకవర్గంలో ప్రతి వాల్మీకి సోదరుడు కూడా ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

కన్నుల పండుగ దుర్గాదేవి శోభాయాత్ర

అత్యంత వైభవంగా దేవి శరన్నవరాత్రుల ఉత్సవాలు

అమ్మవారి వెండికలశం ముక్కుపుడక వేలం పాట లో 7 లక్షల 60 వేలు

చందంపేట దేవరకొండ నీలగిరి వార్త

చందంపేట మండల కేంద్రంలో చందంపేట గ్రామ దుర్గామాత యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన దుర్గాదేవి శోభాయాత్ర కన్నుల పండుగగా సాగింది. గ్రామంలోని సెంటర్ నుండి తీగల చెరువు వరకు అంగరంగ వైభవంగా శోభాయాత్ర నిర్వహించారు.అమ్మవారి విగ్రహ నిమజ్జనం సందర్భంగా శోభాయాత్ర మహిళల కోలాటలు, పిల్లల నృత్యాలు అందరినీ అలరించాయి.ప్రధానంగా నవదుర్గల అలంకరణ విశేషంగా అలరించింది. అమ్మవారి ఆశీస్సులతో, దాతల సహకారంతో, గ్రామ ప్రజల అండదండలతో శరన్నవరాత్రి ఉత్సవాలు దిగ్విజ యంగా నిర్వహించినట్టు నిర్వాహకులు తెలియజేశారు. అదే విధంగా దేవి శరన్నవరాత్రులు సందర్భంగా గ్రామంలో మొట్ట మొదటిసారిగా అమ్మవారిని పెట్టినప్పటికీ యావత్ గ్రామ ప్రజలు సహకరించడం భక్తి భావంతో ఈ శరన్నవరాత్రులు అమ్మవారికి భక్తులు పూజలు అందించడం జరిగింది. శరన్నవరాత్రుల సందర్భంగా గ్రామంలో యువత భక్తి భావం తో 21 మంది అమ్మవారి మాలధారణ చేపట్టి నిష్టతో అమ్మ వారికి పూజలు అభిషేకాలు నిర్వహించారు.అమ్మవారి శోభా యాత్ర సందర్భంగా గ్రామంలో నిర్వహించిన వేలంపాటలో చీరలు ముక్కుపుడక వెండి కలశం అన్ని కలుపుకొని మొత్తంగా 7 లక్షల 60 వేల రూపాయలు వేలంపాట ద్వారా వచ్చాయని నిర్వాహకులు తెలిపారు. గ్రామంలో నిర్వహించిన వేలంపాటలో అమ్మవారి శరన్నవరాత్రుల సందర్భంగా ఏర్పాటు చేసిన హుండీనీ 35 వేల రూపాయలకు, మహిషాసుర మర్దిని దేవి చీరను 55 వేల రూపాయలకు గ్రామానికి చెందిన మంద వెంకటేశం వేలం పాటలో దర్గించుకున్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూదేవీ సవరాత్రులు మహిళలకు ప్రత్యేకమని ఆ అమ్మవారి అనుగ్రహం కలుగుతుందని అన్నారు. సవరాత్రులలో మహాశక్తికి ప్రతీకగా భావించే దుర్గా మాతను పూజిస్తారనీ దుర్గాదేవిని ఆరాధించడం ద్వారా మనిషి జీవితంలోని అన్ని దుఃఖాలు తొలగిపోతాయని, జీవితంలో సానుకూలత, బలం చేకూరుతుందని నమ్మకం అంటున్నానే వారు తెలిపారు.ఆధ్యాత్మిక భావంతో మానసిక శక్తి సిద్ధిం చడంతో పాటు సేవా దృక్పథం అలవారుతుందని, స్నేహపూర్వక వాతావరణం నెలకొంటుంది అన్నారు. ప్రతి ఒక్కరు దుర్గా దేవి శరన్నవరాత్రుల భక్తి శ్రద్ధలతో జరుపుకుంటారని లోక క్షేమం కోసం పూజలు అభిషేకాలు అన్న దానాలు నిర్వహిస్తారని ఆ అమ్మవారి ఆశీస్సులు ఆశీర్వా దాలు ఎల్లవేళలా ప్రజలపై ఉండాలని వారు తెలియజేశారు. ఈ శరన్నవరాత్రుల సందర్భంగా ప్రతిరోజు అమ్మవారి వద్ద గ్రామస్తులు మహిళలు అత్యధిక సంఖ్యలో పాల్గొని ఎన్నడూ కానీ విని ఎరగని రీతిలో అమ్మవారి వద్ద కోలాటాలు బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు.

రెండో ప్రయత్నంలోనే ఉద్యోగం సాధించి ఆదర్శంగా నిలిచిన మమత

దేవరకొండ నీలగిరి వార్త

కొండమల్లేపల్లి మండలం కొల్ ముంతల్ పహాడ్ గ్రామపం చాయతీకి చెందిన బొడ్డుపల్లి యాదగిరి తిరుపతమ్మ దంపతుల కుమార్తె మమత రేండో ప్రయత్నం లోనే ప్రభుత్వ ఉద్యోగం సాధించి పలువురికి ఆదర్శంగా నిలుస్తుంది.2014లో ఇంటర్ పూర్తి చేసిన మమతకు తల్లిదండ్రులు చందంపేట గ్రామానికి చెందిన వట్టేపు చంద్రమౌళి తో వివాహం చేశారు. అనంతరం వారు జీవనోపాధి కోసం కొండమల్లేపల్లికి వచ్చి భర్త డిసిఎం డ్రైవర్గా జీవనం సాగిస్తూ భార్యకు చదువుపై ఉన్న మక్కువను గమనించి టిటిసి పూర్తి చేయించారు.అనంతరం మమత ఒక వైపుగృహిణిగా తమ బాధ్యతలు నెరవేరుస్తూ చదువుపై ఉన్న ఆసక్తితో పోటీ పరీక్షలకు సన్నద్ధం అవుతుంది.వారికి ముగ్గురు సంతానం అయినప్పటికీ ఏ విధంగానైనా ప్రభుత్వ ఉద్యోగం సాధించాలనే ఆసక్తితో 2018 డిఎస్సి లో రెండు మార్కులతో ఉద్యోగం కోల్పోయింది.అయినప్పటికీనాటి నుంచి ఓ పక్కకుటుంబ బాధ్యతలను నెరవేరుస్తూనే ఇటీవల జరిగిన డీఎస్సీ పరీక్షల్లోఫలితాల్లో 74 మార్కులు సాధించి జిల్లాలో 80 ర్యాంకు సాధించింది.... ఇటీవల ప్రభుత్వ ఉద్యోగానికి ఎంపిక కావడంతో తన పదేళ్ల నిరీక్షణకు ఫలితం దక్కిందని సంతోషం వ్యక్తం చేసింది.ప్రభుత్వ ఉపాధ్యాయురాలుగా విద్యార్థులను తీర్చిదిద్దడంలో తనవంతుగా పూర్తిస్థాయిలో కృషి చేస్తానని ఈ

శ్రీ భక్త మార్కండేయ స్వామి దేవాలయంలో దుర్గామాత శోభయాత్ర

దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ పట్టణంలోని శ్రీ భక్త మార్కండేయ స్వామి దేవాలయంలో దుర్గామాత శోభయాత్ర అంగరంగ వైభవంగా నిర్వహించినట్లు ఆలయ అధ్యక్షులు వనం జగదీశ్వర్ ప్రధాన కార్యదర్శి మస్నా మణిదీప్ కోశాధికారి చేరిపెల్లి ఎల్లయ్య తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నవరాత్రులు పూజలు అందుకున్న దుర్గామాత ఆదివారం శోభయాత్ర మహిళల కోలాటాలు భజనలు లతో దేవాలయం నుండి పట్టణ పురవీధుల గుండా శోభయాత్ర నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రత్యేక అమ్మవారిని అలంకరించి స్థానిక కొండ భీమనపల్లి చెరువులో నిమర్జనం చేసినట్లు వారు తెలిపారు. దుర్గామాత నవరాత్రులకు సహకరించిన దాతలకు కమిటీ సభ్యులకు భక్తులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు ఆయన వారు తెలిపారు. అమ్మవారి ఉత్సవ విగ్రహ మూలవిరాట్ చీరలతోపాటు కలశం లడ్డు వేలంపాట నిర్వహించినట్లు వారు పేర్కొన్నారు. సహకరించిన దాతలకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు సిరిపోతు శ్రీరాములు పున్న వెంకటేశ్వర్లు వనం చంద్రమౌళి చిలువేరు చంద్రమౌళి తిరందాసు కృష్ణయ్య ముసిని అంజన్ కుమార్ పున్న శ్రీనివాసులు మాకం చంద్రమౌళి, మసన గిరి సుజాత జయలక్ష్మి వనం వసంత ముత్తమ్మ యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

తెలుగు రాష్ట్రాల్లో మళ్లీ పెళ్లిళ్ల సందడి మొదలైంది

మునగాల: ప్రతినిధి నీలగిరివార్త: అక్టోబర్ 13

మునగాల: తెలుగు రాష్ట్రాల్లో మళ్లీ పెళ్లి సందడి మొదలైంది అక్టోబర్, నవంబర్, డిసెంబర్, నెలలో భారీగా వివాహాలు జరగనున్నాయి, ఈ మూడు నెలల్లోని కొన్ని తేదీలను వేద పండితులు పెళ్లి ముహూర్తాలుగా నిర్ణయించారు, ఇప్పటికే నవంబర్, డిసెంబర్, లో ముహూర్తాలు పెట్టగా ఈ నెలలోనూ నిన్నటి నుంచి పెళ్లిలు మొదలయ్యాయి, అక్టోబర్, లో 13,16, 20,27, నవంబర్ లో 3,7,8,9,10 ,13,14,16,17, డిసెం బర్ నెలలో 5,6,7,8,11, 12,14, 15, 26, తేదీలు వివాహాలకు అనుకూలమైనవి అని, వేద పండితులు వెల్లడించారు.

దుర్గామాత అవతారంలో లిటిల్ ఫ్లవర్ అప్పర్ ప్రైమరీ స్కూల్ విద్యార్థిని

దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ పట్టణంలోని ఫ్లవర్ అప్పర్ ప్రైమరీ స్కూల్ విద్యార్థిని ఆదివారం దుర్గా మాత వేషధారణలో అలరిం చింది. ఈ సందర్భంగా పాఠ శాల కరెస్పాండెంట్ చేరుపల్లి రాజేష్ మాట్లాడుతూ దేవి శరన్నవరాత్రుల్లో భాగంగా అమ్మవారి వేషధారణలో శ్రీ భక్త మార్కండేయ స్వామి దేవాలయంలో జరిగిన శోభ యాత్రలో దుర్గామాతగా వేషా ధారణ గావించిందని తెలిపారు. చిన్నారులకు చిన్నతనం నుండి ఆధ్యాత్మిక చింతనను అలవార్చుకోవాలని సాంస్కృతిక సామాజిక కార్యక్రమాలను పాఠశాలలో ఉపాధ్యాయులు విద్యార్థులకు అలవర్తున్నారని తెలిపారు .

ఎమ్మెల్యే మాణిక్ రావుకు విజయ దశమి శుభాకాంక్షలు తెలిపిన నియోజకవర్గం బిఆర్ఎస్ నాయకులు

జహీరాబాద్ నీలగిరి వార్త 13:

విజయదశమి పండుగను పురస్కరించుకొని జహీరాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జహీరాబాద్ నియోజకవర్గానికి చెందిన బి ఆర్ ఎస్ ముఖ్య నాయకులు స్థానిక శాసనసభ్యులు కొనింటి మాణిక్ రావుని మర్యాద పూర్వకంగా కలిసి దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాణిక్ రావు అందరితో అలయ్ – బలయ్ చేసుకొని ఇలాంటి ప్రేమ అనురాగాల మధ్య ఇటువంటి పండుగ జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని, నియోజవర్గ ప్రజలకు మరోసారి దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాణిక్ రావుతో అలయ్ – బలయ్ కార్యక్రమంలో పాసల్గొన్న వారిలో నియోజవర్గ మండల పార్టీ అధ్యక్షులు, సొసైటీ చైర్మన్ లు డైరెక్టర్ లు, మాజి ఆత్మ చైర్మన్లు డైరెక్టర్లు, మాజీ మున్సిపల్ చైర్మన్ లు, మాజీ కౌన్సిలర్ లు, మాజీ జెడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు, పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులు కమిటీ సభ్యులు, మాజీ సర్పంచ్ లు, మాజీ ఉప సర్పంచ్ లు, మాజీ ఎంపీటీసీ లు, గ్రామ పార్టీ అధ్యక్షులు, కమిటీ సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు యున్నారు.

విజయదశమి పండుగ పురస్కరించుకుని "అలయ్- బలయ్"లో పాల్గొన్న నాయకులు

తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి..

జహీరాబాద్ నీలగిరి వార్త 13:

జహీరాబాద్ పట్టణంలోని ఆదర్శనగర్ కాలనీలో ఆదివారం తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ యన్.గిరిధర్ రెడ్డి స్వగృహంలో జహీరాబాద్ నియోజకవర్గ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులతో విజయదశమి పండుగ పురస్కరించుకుని "అలయ్-బలయ్" చేసుకొని శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ టి ఎస్ ఐ డి సి చైర్మన్ మహ్మద్ తన్వీర్, జహీరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ యం.పి.పిలు, మాజీ జెడ్పీటీసీలు, సోసైటి చైర్మన్లు, మాజీ యం.పి.టిసిలు, మాజీ సర్పంచ్ లు, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు, యూత్ కాంగ్రెస్, యన్. యస్.యూ ఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ భక్త మార్కండేయ స్వామి దేవాలయంలో దుర్గామాత శోభాయాత్ర

దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ పట్టణంలోని శ్రీ భక్త మార్కండేయ స్వామి దేవాలయంలో దుర్గామాత శోభయాత్ర అంగరంగ వైభవంగా నిర్వహించినట్లు ఆలయ అధ్యక్షులు వనం జగదీశ్వర్ ప్రధాన కార్యదర్శి మస్నా మణిదీప్ కోశాధికారి చేరిపెల్లి ఎల్లయ్య తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నవరాత్రులు పూజలు అందుకున్న దుర్గామాత ఆదివారం శోభయాత్ర మహిళల కోలాటాలు భజనలు లతో దేవాలయం నుండి పట్టణ పురవీధుల గుండా శోభయాత్ర నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రత్యేక అమ్మవారిని అలంకరించి స్థానిక కొండ భీమనపల్లి చెరువులో నిమర్జనం చేసినట్లు వారు తెలిపారు. దుర్గామాత నవరాత్రులకు సహకరించిన దాతలకు కమిటీ సభ్యులకు భక్తులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు ఆయన వారు తెలిపారు. అమ్మవారి ఉత్సవ విగ్రహ మూలవిరాట్ చీరలతోపాటు కలశం లడ్డు వేలంపాట నిర్వహించినట్లు వారు పేర్కొన్నారు. సహకరించిన దాతలకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు సిరిపోతు శ్రీరాములు పున్న వెంకటేశ్వర్లు వనం చంద్రమౌళి చిలువేరు చంద్రమౌళి తిరందాసు కృష్ణయ్య ముసిని అంజన్ కుమార్ పున్న శ్రీనివాసులు మాకం చంద్రమౌళి, మసన గిరి సుజాత జయలక్ష్మి వనం వసంత ముత్తమ్మ యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

డీఎస్సీ ఓపెన్ క్యాటగిరిలో ఐదో ర్యాంక్ సాధించిన గంధం హరిప్రసాద్ యాదవ్

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: అక్టోబర్ 13

మునగాల:మండలపరిధిలోని గణపవరం గ్రామానికి చెందిన గంధం హరి ప్రసాద్ ఇటీవల జరిగిన డీఎస్సీ ఫలితాలలో ఓపెన్ క్యాటగిరిలో బయాలజికల్ సైన్స్ లో స్కూల్ అసిస్టెంట్ జిల్లాలో ఐదోర్యాంకు సాధించారు ఈసందర్భంగా బీసీ విద్యార్థిసంఘంఆధ్వర్యంలో, యువత ఘనంగా సన్మానించారు, ఈ సందర్భంగా గంధం హరిప్రసాద్ మాట్లాడుతూ, తండ్రి చనిపోయిన తల్లి కూలినాలి చేసి తనను చదివించిందని తాను కూడా ఇతర పనులకు వెళ్లి కష్టపడి చదువుకున్నానని అన్నారు యువత చెడు మార్గాలలో నడవకుండా కష్టపడి చదివి తల్లిదండ్రుల ఆశయాలను సాధించాలన్నారు. బీసీ విద్యార్థి సంఘంజాతీయప్రధానకార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ యాదవ్ మాట్లాడుతూ, విద్య ద్వారానే అభివృద్ధి సాధ్యమని నేటి యువత చెడు మార్గాలలో నడవకుండా పదిమందికి ఆదర్శంగా తీసుకొని కష్టపడి చదివి ఉద్యోగాల సంపాదించాలని అన్నారు డ్రగ్స్ గంజాయి మద్యపానం తదితర చెడు వ్యసనాలను దూరం చేసుకోవాలని అన్నారు. యూత్ అధ్యక్షుడు గంధం నరేష్ మాట్లాడుతూ జీవితంలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని గుండె నిబ్బరంతో తండ్రి లేకపోయినా తల్లి వల్ల ప్రోత్సాహంతో గంధం హరి ప్రసాద్ చాలా కష్టపడి చదివి ఓపెన్ లో బయాలజికల్ సైన్స్‌లో ఐదో ర్యాంకు సాధించి ఆయనను ఆదర్శంగా తీసుకొని ముందుకు నడవాలన్నారు అలాగే గ్రామానికి చెందిన నెమ్మాది సైదులు, ప్రవళిక సూరేపల్లి శ్రావణి, డీఎస్సీలో ఎస్జీటీలుగా నియామకం కావడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో, యూత్ అధ్యక్షుడు గంధం నరేష్, పచ్చిపాల శ్రీకాంత్, గంధం చిన్న హరి,పచ్చిపాల రవి, లింగరాజు, వినోద్, పవన్ సాయి, వంశీ, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా దసరా వేడుకలు

వేడుకల్లో పాల్గొన్న శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్

శమీ వృక్షానికి ప్రత్యేక పూజలు

రావణ దహనం: ఆకట్టుకున్న బాణసంచా

భారీగా తరలివచ్చిన ప్రజలు

శేరిలింగంపల్లి నీలగిరి వార్త

విజయదశమిని పురస్కరించుకుని శేరిలింగంపల్లి డివిజన్ లోగల హుడా ట్రేడ్ సెంటర్ రామాలయంలో దసరా ఉత్సవాలను ముఖ్య అతిథులుగా విచ్చేసిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆలయం వద్ద ఏర్పాటుచేసిన జమ్మికొమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఒకరికొకరు జమ్మిని పంచుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా రామాలయం ఆవరణలో భారీ ఎత్తున ఏర్పాటుచేసిన రావణాసురుడి దహన కార్యక్రమం అంబరాన్ని అంటింది. రావణ దహనం కార్యక్రమాన్ని కార్పొరేటర్ సంప్రదాయబద్ధంగా నిర్వహించి రావణాసురుడిని దహనం చేశారు. ఈ సందర్భంగా విచ్చేసిన భక్తులు సంబరాలు జరుపుకున్నారు. అనంతరం ఎంబజి లోని ఎల్లమ్మ తల్లి ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాష్ట్ర యువజన నాయకులు రాగం అనిరుధ్ యాదవ్, రాగం అభిషేక్ యాదవ్ గార్లు విచ్చేసి యువతలో జోష్ నింపారు. కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ గారు మాట్లాడుతూ..కష్టాల కడలి నుంచి విజయానికి నాంది పలికే పండగే విజయదశమి అని అన్నారు. మనం పూజించే ప్రతి దేవుడు విజయం సాధించిన రోజు విజయదశమని అన్నారు. మనందరి జీవితాల్లో విజయాలు రావాలని, ప్రతి ఇల్లు సుఖసంతోషాలతో ఉండాలని కోరారు.

ఈ కార్యక్రమంలో పురప్రముఖులు, సీనియర్ నాయకులు, ఆయా కాలనీ సంఘాల ప్రతినిధులు, శ్రేయోభిలాషులు, భక్తులు తదితరులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

దండేపల్లి గ్రామంలో ఘనంగా రావణ వర్ధంతి

ఎల్కతుర్తి మండల నీలగిరి వార్త ప్రతినిధి నవంబర్ 12

ఎల్కతుర్తి మండలం దండేపల్లి గ్రామంలోని గాంధీ సెంటర్ వద్ద అంబేద్కర్ యువజన సంఘం మరియు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో రావణ వర్ధంతి కార్యక్రమం నిర్వహించడం జరిగింది.. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి నాస్తిక్ రాకేష్ మాట్లాడుతూ రావణుడు మహిళలను గౌరవించి, మహిళలను రక్షించి, మానవతా విలువలను కాపాడినటువంటిగొప్ప చక్రవర్తిని, రావణ వద పేరుతో దసరా రోజున ఆయన చిత్రపటానికి నిప్పు అంటించడం అమానుషమని తెలియజేసినారు. నేడు భారతీయ జనతా పార్టీ, పాలనలో మణిపూర్‌లో మహిళలని చిత్ర హింసలకు గురిచేసి నగ్నంగా ఊరేగించిన వారిని గాలికి వదిలిన రామ భక్తులే నేడు రావణ వద చేయడం విడ్డూరమని తెలియజేసినారు.

ఈ కార్యక్రమానికి హాజరైన కట్కూరి రాజేందర్ గారు మాట్లాడుతూ ఈ దేశంలో శూద్రుడైన చత్రపతి శివాజీ మహారాజ్ రాజుగా అంగీకరించకుండా ఆనాడు బ్రాహ్మణులు చత్రపతి శివాజీ పట్టాభిషేకాన్ని అడ్డుకున్నారు. శివాజీ కుమారుడైన శంబాజీని చంపి గుడి పడవ పండుగను చిత్రీకరించినారు.నేడు వారే చత్రపతి శివాజీ హిందూ ధర్మ రక్షకుడని వక్రీకరించి బహుజనులను మోసం చేస్తున్నారని, శూద్రుడైన శంభుకుడు విద్య కోసం తపస్సు చేస్తే రాముడు అతని తల నరకడం అధర్మం అయినందున ఆనాటి రావణాసురుడి చెల్లెలు అయినటువంటి సూపన,తాటకి లను అన్యాయంగా హతమార్చిన రాముడిది అధర్మమని తెలియజేసినారు చరిత్రలో విజయదశమి 2285 సంవత్సరాల క్రితం పాండ్యమి రోజున అశోకుడు కళింగ యుద్ధాన్ని జయించి రెండు సంవత్సరాల తర్వాత విజయదశమి నాడు రక్తపాతానికి చలించి దమ్మ విజయాన్ని ప్రకటించి నేను నా వారసులు రాజ్య కాంక్ష కోసం, రాజ్య విస్తరణ కోసం ఎవరూ ఖడ్గము పట్టి యుద్ధం చేయరని ప్రకటించినాడు. విజయదశమి రోజున మొగలిపుత్ర ఉపగుప్తుని సమక్షంలో బౌద్ధ ధర్మాన్ని స్వీకరించారు, ఈ గొప్ప చరిత్రని ప్రజలు దమ్మ విజయంగా విజయదశమి జరుపుకునే వారు. ఈ చరిత్రని కనుమరుగు చేయడానికి బ్రాహ్మణవాదులు, మహిషాసురుణ్ణి,రావణాసురుల వద కా ర్యక్రమాలు దేశవ్యాప్తంగా జరుపుతున్నారు. నేడు విజ్ఞాన వంతులైన ఎస్సీ ఎస్టీ బీసీలు, క్షుద్ర అగ్ర కులాలు సైతం బ్రాహ్మణవాదులు చేసిన ఆశాస్త్రీయమైన పండుగల చారిత్రక నేపథ్యాన్ని తెలుసుకోక.. బ్రాహ్మణవాద సంస్కృతిని.. తమ సంస్కృతిగా ఉత్సవాలు జరుపుకోవడం శత్రువుని పూజిం చడం, మిత్రువుని ద్వేషించడం లాంటిదే అవుతుందని సభను ఉద్దేశించి తెలియజేసినారు. 1956 వ సంవత్సరంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారు ఐదు లక్షల మందితో అశోక విజయదశమినాడు బౌద్ధాన్ని స్వీకరించినాడు. నేటికీ ప్రతిఏటా విజయదశమి నాడు నాగపూర్‌లో బీసీ ఎస్సీ ఎస్టీలు బౌద్ధాన్ని స్వీకరించే కార్యక్రమాన్ని కొనసాగించుచు న్నారు. ఇకనైనా విద్యావంతులైన బీసీ ఎస్సీ ఎస్టీ విద్యావంతులారా ఇకనైనా చరిత్రను తెలుసుకొని జ్ఞానవంతమైన సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం నాయకులు, విగ్రహ కమిటీ నాయకులు, కామెరా వెంకటరమణ, ఎలబోయిన నవీన్, స్వామినాథం గౌడ్,జూపాక శ్రీనివాస్, జన్ను మహేష్, గడ్డం సంజీవ్, కుక్కముడి సురేష్,జన్ను సాయి ప్రసన్న,గడ్డం రాజనర్సు,కట్కూరి సురేష్ కట్కూరి రవి, చిర్ర మల్లయ్య, ఎలా బోయిన రాజయ్య, జన్ను ఐలయ్య, జన్ను బద్రి, కామెర రాజయ్య, ఎలా బోయిన చంద్రయ్య, కట్కూరి కిషన్, తదితరులు పాల్గొన్నారు.

క్రీడల్లో గెలుపు ఓటములు సహజం

నియోజకవర్గ ఇంచార్జ్ డా చంద్రశేఖర్

జహీరాబాద్ నీలగిరి వార్త 13:

క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని, గెలిచిన వారు పొంగిపోకుండా, ఓడిన వారు కృంగిపోకుండా ముందుకు సాగాలని, దసరా పండగ సెలవుల్లో ఇంత చక్కటి వాలీబాల్ టౌర్ని నిర్వ హించిన నిర్వాహకులకు అభినందిస్తూ భవిష్యత్తులో ఇలాంటి టౌర్నీలు మరిన్ని నిర్వహించాలని జహీరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ చంద్రశేఖర్ అన్నారు. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం కోహిర్ మండలంలోని మనియార్ పల్లి గ్రామంలో నిర్వహించిన వాలిబాల్ టోర్నమెంట్ విజేతలకు నగదు ప్రొత్సహకాలు అందించి డా చంద్రశేఖర్ చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో కోహిర్ మం డల కాంగ్రెస్ అధ్యక్షుడు పి రామలింగ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అద్య క్షుడు ఆర్షద్ అలీ, మొగుడం పల్లి మండల పార్టీ అధ్యక్షుడు మాక్సుద్ అహేమద్, పట్టణ అధ్యక్షుడు కండేం నర్సింలు, న్యాల్కల్ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, ఉగ్గేల్లి రాములు యాదవ్, ఝారసంగం మండల మాజి ఎంపిపి దేవదాస్, చింతల్ ఘాట్ నాయకులు మొహమ్మద్ ఎక్బాల్, శేకపూర్ నాయకులు మొహమ్మద్ ఖుర్షీద్, ఎమ్ కె మూర్జల్, కాంగ్రెస్ నాయకులు, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తి అదృశ్యం

జహీరాబాద్ నీలగిరి వార్త 13:

ఝరాసంగం మండలం గినియార్పల్లి గ్రామానికి చెందిన గొల్ల ఆనంద్ కుమార్, వయస్సు 45 సంవత్సరాలు 6వ అక్టోబర్, 2024 ఆదివారం ఉదయం 10 గంటలకు ఇంటి నుండి బయలుదేరి ఇంతవరకు ఇంటికి చేరుకోలేదని అతని కుటుంబ సభ్యులు తెలిపారు. ఇట్టి వ్యక్తి ఇంటి నుండి బయలుదేరే సమయంలో తెల్ల షర్టు, నల్ల రంగు ప్యాంటు ధరించి ఉన్నాడని తెలిపారు. అతని ఆచూకీ కోసం బంధువులు, కుటుంబ సభ్యులు, స్నేహితుల ఇళ్లలో వెతికినా సమాచారం లభించలేదు. దింతో దగ్గరిలోని ఝరాసంగం పోలీస్ స్టేషన్‌లో మిస్సింగ్ కేసు నమోదు చేసినట్టు అతని కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. ఇట్టి వ్యక్తి ఎక్కడైనా కనిపించినచో సెల్ నంబర్స్ 9182446808 లేక 8688717883లకు ఫోన్ చేసి తెలుపవలసినది వారు కోరారు. ఎవరైతే ముందుగా సమాచారం అందిస్తారో వారికి 10 వేల రూపాయలు పారితోషికం బహుమతిగా ఇవ్వబడునని వారు తెలిపారు.

మానవత్వం చాటుకున్న కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పండ్ల రాజు

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని బాయ్స్ హై స్కూల్ ముందు ఫిట్స్ వచ్చి రోడ్డుపై పడి ఉన్న వ్యక్తిని చూసి మానవత్వం చాటుకున్నారు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పండ్ల రాజు. ఆదివారం మధ్యాహ్నం బాయ్స్ హై స్కూల్ ముందు ఒక్క వ్యక్తి ఫిట్స్ వచ్చి కింద పడిపోయాడు. అటు వైపు కారులో వెళ్తున్న పండ్ల రాజు వెంటనే కారు ఆపి పక్కనపెట్టి ఫిట్స్ వచ్చి కిందపడిన వ్యక్తిని చూసి లేపి వెంటనే ఆటో మాట్లాడి ఆటోలో ఎక్కించి చికిత్స నిమిత్తం కామారెడ్డి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. వైద్యం అందించాలని వైద్యులకు తెలిపారు.

రికార్డు స్థాయిలో దుర్గ అమ్మవారి లడ్డు ప్రసాదం, పట్టుచీర

గట్టుపల్, నీలగిరి వార్త ప్రతినిధి:

దుర్గా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అత్యంత భక్తిశ్రద్ధలతో అమ్మవారి పూజలు నిర్వహించారు. అమ్మవారి చేతిలోని పూజలు అందుకున్న లడ్డు ప్రసాదం దక్కించుకుంటే అమ్మవారి ఆశీస్సులతో వారింట సిరిసంపదలు కలుగుతాయని భక్తుల నమ్మకంతో... నవరాత్రి ఉత్సవాల ముగిసిన ఆదివారం రోజున గట్టుపల్ మండలంలోని తెరటుపల్లిలో రికార్డ్ స్థాయిలో అమ్మవారి లడ్డు ప్రసాదం, అమ్మవారి శేష వస్త్రమైన పట్టు చీరను రికార్డ్ స్థాయిలో భక్తులు కైవసం చేసుకున్నారు. లడ్డును వేలంపాటలో బిజిలి చిన రాములు అండాలు దంపతులు 91, వేల కు, దక్కించుకున్నారు. అదేవిధంగా అమ్మవారి శేష వస్త్రమైన పట్టుచీరను బండారి కృష్ణయ్య మాణిక్యమ్మ కుమారుడు రాజు శ్రీలత దంపతులు 72 వేలకు దక్కించుకున్నారు. పూజా కార్యక్రమంలో బ్రహ్మశ్రీ వేద పండితులు మాడ పాపయ్య శర్మ, పాల పవన్ శర్మ, అర్చకులు అశోక్, రామేశ్వరరావు, చైతన్య యూత్ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

దసరా ప్రత్యేక బస్సులలో ఆక్యుపేషన్ రేషియోలో దేవరకొండ డిపో రాష్ట్రంలోనే మొదటి స్థానం

సహకరించిన ఉద్యోగులకు కృతజ్ఞతలు తెలియజేసిన ఆర్టీసీ డిపో మేనేజర్ తల్లాడ రమేష్ బాబు

దేవరకొండ నీలగిరి వార్త

దసరా పండుగ సందర్భంగా దేవరకొండ డిపోలో ప్రత్యేక బస్సులను ఈనెల 11 న, నడిపిన బస్సుల ద్వారా ఒక్కరోజే దేవరకొండ డిపో 35.86 లక్షల రూపాయలు ఆర్జించి, ఆక్యుపేషన్ రేషియో లో 118.90 తో రాష్ట్రంలోనే మొదటి స్థానం సంపాదించడం సాధించిందని దేవరకొండ డిపో మేనేజర్ తల్లాడ రమేష్ బాబు తెలిపారు. మొత్తంగా 46 వేల 755 కిలోమీటర్లు నడిపి 51,750 ప్రయాణికులను గమ్యస్థానాలకు క్షేమంగా చేరవేయడం జరిగింది. ఇదంతా మా ఉద్యోగస్తుల క్రమశిక్షణ వలన మరియు ప్రయాణికుల ఆదరణ వలన సాధించడం జరిగింది. ఇలాగే ప్రయాణికులు ఆదరించాలని కోరుతున్నాము. ఆర్టీసీని మరింత ఆదరించి ఆర్టీసీ అభివృద్ధికి కృషి చేయాలని ప్రయాణికులను కోరారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో మొదటి స్థానం సాధించిన సాధించడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేయడంతో పాటు కృషిచేసిన ప్రతి ఉద్యోగికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు.